A1TV NEWS

నేటి APTEL 2023/16425

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 119 గురువారం నవంబర్ 16- 2023 పేజీలు 4. వేల :4 /



## పౌరుషాల పల్నాడు గడ్డను

# అభివృద్ధి గడ్డగా మారుస్తున్నాం.

ఆంధ్ర ప్రగతి పల్నాడు జిల్లా నవంబర్ 15:
కుప్పం ప్రజలకే నీళ్లు ఇవ్వని చంద్రబాబు ఇతర ప్రాంతాలకు మేలు చేస్తాడా?

పల్నాటి సీమ రూపురేఖులను సమూలంగా మార్చే దిశగా అడుగులు వేస్తూ పల్నాడు జిల్లా మాచర్ల వద్ద రూ. 340 కోట్లతో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామని సీఎం జగన్ పేర్కొన్నారు. పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తున్నామని సీఎం పేర్కొన్నారు. పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందించబోతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ఈ ప్రాజెక్టు చేపట్టారని, ప్రస్తుతం అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఏదైనా పని చేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును దశలవారిగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు అందింబోతున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు మహిళా సాధికారితకు కృషి చేశామని, రూ.2 లక్షల 40 వేల కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయని, డీబీటీ నాన్‌డీబీటీ ద్వారా రూ.4 లక్షల 10వేల కోట్లు అందించామని, కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలు అందించామని సీఎం వివరించారు.


“దాశాబ్ధాలుగా ఈ పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులు, రూపురేఖలు మార్చాలనే తపన, తాపత్రయంతో ఈ రోజు రూ.340 కోట్లతో వరికపుడిసెల ఎత్తిపోతల ద్వారా కృష్ణ జలాలు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా చెప్పడానికి సంతోషపడుతున్నాను. గతంలో మీరంతా గమనించే ఉంటారు. ఈ పథకానికి ఎన్నికలకు కేవలం నెల ముందు ఇదే ప్రాజెక్టుకు ఎటువంటి అనుమతులు లేకపోయినా కూడా ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ చేయకుండానే గత పాలకులు వచ్చి మనందరిని మోసం చేసేందుకు టెంకాయ కొట్టారు. మనందరిని నమ్మించేందుకు ప్రయత్నం చేశారు. నిసిగ్గుగా మోసం చేశారు. ఇదే ప్రాజెక్టుకు ఈ రోజు అటవీ శాఖ అనుమతులు అన్ని కూడా నవంబర్ 6వ తేదీన వచ్చాయి. అభయ అరణ్యం కావడంతో వారికి సంబంధించిన అనుమతులు ఇదే ఏడాది మే మాసంలో అనుమతులు వచ్చాయి. మీ బిడ్డ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే భూ సేకరణజరిగింది. ఇవన్నీ కూడా లేకుండానే ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏ అనుమతులు లేకుండానే, భూ సేకరణ చేయకుండానే ఏ రకంగా ఆ పెద్దాయన అప్పట్లో చంద్రబాబు టెంకాయ కొట్టాడని గట్టిగా అడుగుతున్నాను. ఏదైనా పని చేయడానికి చిత్తశుద్ధి, నిజాయితీ ఉండాలి” అని సీఎం జగన్ పేర్కొన్నారు.అక్కచెల్లెమ్మలను మోసం చేయాలని అడుగులు వేస్తే ఏం జరుగబోతుందని 2019లో ప్రజలే గట్టిగా సమాధానం చెప్పారని సీఎం గుర్తుచేశారు. ఈ లిఫ్ట్‌ను నాలుగు పంపులతో నాగార్జున సాగర్‌కు ఎగువ భాగంలో నిర్మించి మొదటి దశ కింద 1.57 టీఎంసీల నీటిని తరలించడం ద్వారా 25 వేల ఎకరాలకు సాగునీరు, 20 వేలమంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిపారు. దాదాపుగా రూ.340 కోట్లతో ఈప్రాంతానికి నీటిని తీసుకువచ్చే కార్యక్రమం జరుగుతోందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి ఎంత అవసరమో పూర్తిగా తెలిసిన వ్యక్తుల్లో నేను ఒకడినని, ఈ ప్రాంతం ప్రజల గుండె చప్పుడు తెలిసిన వ్యక్తిగా చుట్టుపక్కల నియోజకవర్గాలకు కూడా దశల వారీగా నీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టే కాకుండా ఈ పల్నాడును, ఈ పౌరుషాల గడ్డను అభివృద్ధి గడ్డగామార్చేందుకు ఏడు దశాబ్ధాలుగా ఎవరూ కూడా సహసం చేయని విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ అడుగులు వేశామని పేర్కొన్నారు. పల్నాడును ప్రత్యేక జిల్లా చేయడమే కాకుండా ఈ ప్రాంతానికి ఇప్పటికే వేగంగా పనులు జరుగుతున్న మెడికల్ కాలేజీని తీసుకువచ్చింది కూడా మనందరి ప్రభుత్వమే అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఈ రోజు ఒక్క పల్నాడే కాదు. .రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను ప్రజలను, ప్రధానంగా పేదవర్గాలను నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు, నా నిరుపేద వర్గాలకు సామాజిక, ఆర్థిక, విద్య, మహిళా సాధికారత ఇవ్వడానికి ఈ 53 నెలల కాలంలో ప్రతి నిమిషం, ప్రతి రూపాయి ఖర్చు చేసిందని తెలిపారు.

## బీటెక్ రవిని చూసి జగన్ భయపడుతున్నాడు.



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 15:
పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీటెక్ రవికి ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి జగన్, రాష్ట్ర పోలీసులే పూర్తి బాధ్యత వహించాలని తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.రాజకీయ కక్ష సాధింపు కోసం పోలీసుల్ని జగన్ పార్టీ కార్యకర్తల్లా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీటెక్ రవి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ‘పులివెందుల వెళ్లాలంటే జగన్ గజగజ వణుకుతున్నారు. పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరెస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత..ఇలా ఇన్ని చేసినా సరే తనకు ఓట్లేసిన జనాలను చూడాలంటే జగన్‌కు భయం. బీటెక్ రవిని చూసి జగన్ భయపడుతున్నారు’ అని లోకేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.పులివెందులలో ప్రజల పక్షాన పోరాడుతున్నందుకే బీటెక్ రవిని అక్రమంగా అరెస్టు చేశారని తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. పులివెందులలో ఓటమి భయంతోనే ఆయన్ను అక్రమ కేసులతో వేధిస్తున్నారని పేర్కొన్నారు. బీటెక్ రవి అరెస్టు జగన్ సైకో తత్వానికి నిదర్శనమని ఓ ప్రకటనలో వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా.



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 15:
స్కిల్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈనెల 16కు విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి తెలియజేశారు.చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్‌పై బుధవారం విచారణ ప్రారంభమైంది. హైకోర్టు విచారణ చేపట్టగా.. సీఐడీ తరపు న్యాయవాదులు పాస్ ఓవర్ అడిగారు. అదనపు అఫిడవిట్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో హైకోర్టు విచారణను మధ్యాహ్నం 12.15లకు వాయిదా వేసింది. అనంతరం మధ్యాహ్నం నుంచి కోర్టులో వాదనలు జరిగాయి. సీఐడీ అదనపు అఫిడవిట్‌ను దాఖలు చేసింది. చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇవ్వొద్దంటూ అఫిడవిట్‌లో పేర్కొంది. సీఐడీ తరపు న్యాయవాది ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అనంతరం హైకోర్టు వాదనలను గురువారానికి వాయిదా వేసింది.

4




## ఏసీబీకి చిక్కిన అవినీతి చేప.

ఆంధ్ర ప్రగతి ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 15:
మైలవరంలో ఏసీబీ ట్రాప్ ఫారెస్ట్ ఆఫీస్ లో సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఏ.రామకృష్ణ ఇంటిపై ఏసీబీ దాడులు.రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన రైతు గండిపూడి రాంబాబు అనే వ్యక్తి రామకృష్ణ కి 23వేలు లంచం ఇస్తుండగా ట్రాప్ చేసి పట్టుకున్న ఏసీబీ ఫారెస్ట్ కార్యాలయం దగ్గర్లో రామకృష్ణ అద్దెకు ఉండే గదిలో తనిఖీలు చేస్తున్న ఏసీబీ బృందం.

## టిడిపి నేత బీటెక్ రవి పై కేసు అరెస్ట్ నమోదు.

3



## వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న టీమిండియా.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ నవంబర్ 15:
భారీ అంచనాలతో ఐసీసీ వన్డే వరల్డ్ కప్ 2023 టోర్నీని మొదలెట్టిన భారత క్రికెట్ జట్టు, ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మొదటి సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో గెలిచింది భారత్.గత ప్రపంచ కప్ సెమీస్‌లో న్యూజిలాండ్ చేతుల్లో 18 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా, నాలుగేళ్ల తర్వాత ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్టైంది.. 397 పరుగుల లక్ష్యఛేదనలో న్యూజిలాండ్, 48.5 ఓవర్లలో 327 పరగులకి ఆలౌట్ అయ్యింది. 398 పరుగుల భారీ లక్ష్యఛేదనలో న్యూజిలాండ్‌కి ఆరంభంలోనే షాక్ తగిలింది. 15 బంతుల్లో 3 ఫోర్లతో 13 పరుగులు చేసిన డివాన్ కాన్వేని అవుట్ చేసిన మహ్మద్ షమీ, ఆ తర్వాతి ఓవర్‌లో రచిన్ రవీంద్రను పెవిలియన్ చేర్చాడు. 39 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది న్యూజిలాండ్.కెప్టెన్ కేన్ విలియంసన్, డార్ల్ మిచెల్ కలిసి మూడో వికెట్‌కి 181 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. 73 బంతుల్లో 9 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 69 పరుగులు చేసిన కేన్ విలియంసన్‌ని అవుట్ చేసిన మహ్మద్ షమీ, టీమిండియాకి బ్రేక్ అందించాడు..



అదే ఓవర్‌లో టామ్ లాథమ్‌ని డకౌట్ చేశాడు మహ్మద్ షమీ. గ్లెన్ ఫిలిప్స్, డార్ల్ మిచెల్ కలిసి ఐదో వికెట్‌కి 75 పరుగులు జోడించారు. 33 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 41 పరుగులు చేసిన గ్లెన్ ఫిలిప్స్‌ని జస్ప్రిత్ బుమ్రా అవుట్ చేశాడు. మార్క్ చాప్‌మన్ 2 పరుగులు చేసి కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు.119 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో 134 పరుగులు చేసిన డార్ల్ మిచెల్ కూడా మహ్మద్ షమీ బౌలింగ్‌లోనే అవుట్ అయ్యాడు. న్యూజిలాండ్ టాపార్డర్‌లో ఐదుగురు బ్యాటర్లు మహ్మద్ షమీ బౌలింగ్‌లో అవుట్ కావడం విశేషం.. మిచెల్ సాంట్నర్ 9, టిమ్ సౌథీ 9 పరుగులు, లూకీ ఫర్గూసన్ 6 పరుగులు చేసి అవుట్ అయ్యారు. మహ్మద్ షమీ 7 వికెట్లు తీసి అదరగొట్టాడు. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా, 397/4 పరుగుల భారీ స్కోరు చేసింది. విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 50వ సెంచరీ చేయగా శ్రేయాస్ అయ్యర్ బ్యాక్ టు బ్యాక్ సెంచరీలు చేశారు. రోహిత్ శర్మ 47, శుబ్‌మన్ గిల్ 80, కెవెల్ రాహుల్ 39 పరుగులు చేశారు.

# ఘనంగా నిర్వహించిన "జన్ జాతీయ గౌరవ్ దివాస్"వేడుకలు.

### -వేడుకల్లో పాల్గొన్న డిఆర్ఓ, గిరిజన సంక్షేమ నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 15:
దోపిడీ వ్యవస్థకు వ్యతిరేఖంగా అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలలో జన్ జాతీయ గౌరవ్ దివాస్ వేడుకలు (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023 ) ఘనంగా జరిగాయి. బిర్సా ముండా చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి.... అనంతరం జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వలస ప్రభుత్వం దోపిడీ వ్యవస్థకు వ్యతిరేఖంగా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా అన్నారు.కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు గిరిజన సంఘాలు దేవుడుగా భావించే బిర్సా ముండా జయంతి రోజు నవంబర్ 15 వ తేదీన జన్ జతీయా దివాస్ గా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. 22 సంవత్సరాల వయస్సులోనే బ్రిటిష్ పాలకులపై పోరాటం జరిపి గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు.గిరిజనుల సాంస్కృతిక మూలాలను అర్థం చేసుకొని ఐక్యతను పాటించాలని....అందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. జనజాతీయ గౌరవ్ దివాస్ వేడుకల్లో భాగంగా అన్ని విద్యా సంస్థల్లో "స్వాతంత్ర పోరాటంలో జనజాతి వీరుల త్యాగ" అనే అంశంపై క్విజ్, వ్యాస రచన పోటీలు, సోషల్ యాక్టివిటిస్ పెద్ద సంఖ్యలో చేపట్టాలని డిఆర్ఓ గిరిజన సంక్షేమ అధికారిని సూచించారు.

జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ గిరిజన స్వాతంత్ర సమరయోధుల గౌరవార్థం నవంబర్ 15 వ తేదీన" జనాజాతీయ గౌరవ్ దివాస్" గా కేంద్ర ప్రభుత్వం గతేడాది ప్రకటించిదన్నారు. ఈ వేడుకలు ఈ నెల 26 వ తేదీ వరకు 15 రోజులు పాటు వుంటాయని ఆయన తెలిపారు. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు గిరిజన సంఘాల నాయకులు సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతి సంఘం నాయకుడు పాల్గొని జన జాతీయ గౌరవ్ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పాణ్యం మరియు నెరవాడ నుంచి వచ్చిన గిరిజన విద్యార్థులు వివిధ గిరిజన లంబాడీ సాంస్కృతిక నృత్యాలు చేసి కార్యక్రమాన్ని మరింత ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరక్టర్ శ్రీమతి బి.హైమావతి, రాష్ట్ర గిరిజన ప్రజా సమాఖ్య అధ్యక్షులు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి గిరిజన ప్రజా సమాఖ్య కె.రవి నాయక్, ఐ బి ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎస్. బాల నాయక్,





రాష్ట్ర దళిత గిరిజన సమాఖ్య సంఘం అధ్యక్షులు డి.నాయక్, ఎరుకల సేవ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రుడు, యమ్.రవీంద్ర నాయక్, గిరిజన విద్యార్థి సమాఖ్య ,రాయలసీమ ఇంచార్జ్ యు. వీరన్న, జిల్లా అధ్యక్షులు గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం, విజయ్ నాయక్, జిల్లా అధ్యక్షులు ఎన్.సుంకన్న, జిల్లా నుంచి వచ్చిన విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలకు పరిష్కారం. ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ఆయా గ్రామాలు, వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తుందని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 24 వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నుండి విడుదల చేసిన 20 లక్షల రూపాయలతో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి కల్వర్టు, రోడ్లు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ షేక్ షహనాజ్ వార్డు ఇన్చార్జి రహంతుల్లా. ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువ కావడం, అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. 24వ వార్డులో గతంలో నీటి సమస్య ఉండేదని, నేడు ఆ సమస్యను పరిష్కరించి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనులతో ప్రజలు తమ యొక్క సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో...మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, అడ్వకేట్ శ్రీనివాసులు,




కౌన్సిలర్ కలాం భాష, సోమశేఖర్ రెడ్డి, పెద్ద కబీర్,మునయ్య,కాజా వలి, మస్తాన్, కలం, మదర్, కైరాత్, శ్రీనివాస్ యాదవ్, నజీర్, నారాయణ, రసూల్ , మరియు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

# ఎవరు ఎవరికి మద్దతు తెలిపినా, రాష్ట్రంలో జగనన్నే ముఖ్యమంత్రిగా గెలిచేదని స్పష్టంచేసిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
టీడీపీ జనసేన ఎవరు ఎవరికి మద్దతు తెలిపినా ఉమ్మడిగా వచ్చినా రాష్ట్రంలో జగనన్నే ముఖ్యమంత్రిగా అధికార పీఠం ఎక్కేదని వైఎస్ఆర్సిపి నే విజయం సాధిస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి నంద్యాల పట్టణంలోని 40వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగి పెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో 174 వరోజు ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగంగా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ సంబంధిత కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు.

టిడిపి జనసేన పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న ఎన్నికలకు ఉమ్మడి మేనిపెస్టో తో వస్తున్నారని, ఈ విషయంపై ఎలా స్పందిస్తారన్న విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే సమాధానం ఇస్తూ... టీడీపీ జనసేన పార్టీ లు తెలంగాణలో టీడీపీ కాంగ్రెస్ పార్టీకి, జనసేన పార్టీ బీజేపీకి



మద్దతు ఇస్తుండటం చూస్తే వారిలో వారికి ఏకాభిప్రాయం లేదని, ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారో.. ఎవరు ఎవరితో ఉన్నారో తెలుసుకోవచ్చున్నారు. ద్వంద్వ అభిప్రాయాలు, నిర్ణయాలతో ఉన్న ఇరు పార్టీలను ప్రజలు నమ్మరన్నారు. అలాగే రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు సాగు నీటిని అందించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారన్న ప్రశ్న కు ఎమ్మెల్యే సమాధానం చెబుతూ....వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులకు అండగా ఉంటూ పంటల సాగుకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. లోకేష్ , చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ రోడ్లపై తిరుగుతున్నారని...అందుకే వర్షాలు కురవడంలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రతి రైతుకు అండగా నిలుస్తున్నామని



తెలుగుదేశం నాయకులకు ఎలక్షన్ల సమయంలో మాత్రమే రైతులు ప్రజలు వారికి గుర్తువస్తారని కరోనా సమయంలో ఒక్క తెలుగుదేశం నాయకుడు కూడా ప్రజల వద్దకు వచ్చిన పాపాన పోలేదని ఇప్పుడు తెలుగుదేశం నాయకులను నమ్మే పరిస్థితి లేదని వచ్చే ఎన్నికలలో కూడా రాష్ట్రంలో మరియు నంద్యాలలో వైఎస్సార్ జెండా ఎగరవేస్తామని రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో , నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్న శేషయ్య , వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ కలాం భాష శాదిక్ భాషా సమ్మద్ , కృష్ణమోహన్, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ కిరణ్ కుమార్ ,రహంతుల్లా,హరి,నాగరాజు, రాజా, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# స్పందన ఫిర్యాదుకు స్పందించిన ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
ఏఐవైఎఫ్ నేతలు స్పందనలో చేసిన ఫిర్యాదుకు స్పందించిన నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్, ఆర్ ఎం ఓ, ఏ ఆర్ ఎం ఓ మరియు డాక్టర్లు.పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించిన ఏఐవైఎఫ్-ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు ధనుంజయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో పేద రోగులకు మందులు (డ్రగ్స్) బయటికి రాయడం పై విచారణ చేపట్టి బయటికి రాయకుండా హాస్పిటల్ లోనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో,కార్డియాలజీ మరియు ఇతర మేజర్ డాక్టర్స్ తక్షణమే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకొని కర్నూలుకు రెఫర్ చేయడం మానుకోవాలని, మరియు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న పేద రోగుల పట్ల నర్సులు, సిబ్బంది అసభ్యకర పదజాలం మానుకునెలా చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ ప్రధాన గేటు ముందు ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని, మరియు డాక్టర్స్ కర్నూల్ నుంచి అప్ అండ్ డౌన్ చేయకుండా నంద్యాలలోనే ఉంటూ హాస్పిటల్ లో నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్- ఏఐఎస్ఎఫ్ నేతలు స్పందనలో చేసిన ఫిర్యాదుకు స్పందించినటువంటి హాస్పిటల్ సూపర్డెంట్, ఆర్ఎమ్ఓ,ఏఆర్ఎంఓ మరియు డాక్టర్స్ నంద్యాల జిల్లా ఏఐవైఎఫ్- ఏఐఎస్ఎఫ్ కార్యదర్శులు నాగ రాముడు,ధనుంజయలతో ఈరోజు చర్చించి ఈ సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు.

# డిసెంబర్ 24న తితిదే ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు.

### - డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 15:
విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించి, వ్యక్తిత్వ వికాసంతోపాటు జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్ళను ఎదుర్కొనుటకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గీతా జయంతి సందర్భంగా నిర్వహించే భగవద్గీత కంఠస్థ పఠన పోటీలను ఈ సంవత్సరం నంద్యాల జిల్లా కేంద్రంలోని అమ్మవారిశాలలో ఉన్న శ్రీ గీతా మందిరం నందు డిసెంబర్ 24 వ తేదీ ఆదివారం నంద్యాల పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం, గీతా మందిరం నందు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం నంద్యాల పట్టణం, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లోని శ్రీగీతా మందిరం నందు జరిగిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. 6-7 తరగతులకు ఒక విభాగంగా, 8-9- తరగతులకు మరో విభాగంగా, భగవద్గీత మొత్తం నేర్చుకున్న వారికి 18 సంవత్సరాలలోపు విద్యార్థులకు ఒక విభాగంగా, 18 సంవత్సరాలు పైబడిన వారికి ఒక విభాగంగా మొత్తం నాలుగు విభాగాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన నాలుగు విభాగాల వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ, వరుసగా రూ.1000-00, 750-00, 500-00 నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్వహించడం అభినందనీయ మని పలు ధార్మిక సంస్థల ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి శ్రీనివాసులు, కార్యదర్శి భైసాని రామశేషు, గీతా ప్రచారకులు యం.మద్దయ్య స్వామి,ఎ. మధు, జి.రోజ, కె. సుజాత, కె. ఉమామహేశ్వరి, ఇ. వరలక్ష్మి, ఎ.ఉషారాణి, యం.సరస్వతమ్మ, కె.పద్మ, యు.సత్యప్రియ వాసవీ మహిళా మండలి అధ్యక్షులు టి.ఇందుమతి, కార్యదర్శి కె.శోభారాణి, బి. విజయకుమారితో పాటు గీతా ప్రచార సంఘం సభ్యులు, వాసవీ మహిళా మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వివరములకు 9059802265 - 9177640613 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# సుగుణమ్మ,లక్ష్మీ లను ఆర్థికంగా మోసం చేసిన కమ్మ వెంకటేశ్వర్లు పై న్యాయ పోరాటం.

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 15 :
రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో మహిళలు అయిన సుగుణమ్మ మరియు లక్ష్మీ లను ఆర్థికంగా మోసం చేసిన వెంకటేశ్వర్లు తక్షణమే వారి డబ్బులను వారికి ఇవ్వాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. స్థానిక ధర్నా చౌక్ వద్ద యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బాధితురాలు సుగుణమ్మ తో నంది విజయలక్ష్మీ , భారతమ్మ , ముడియం సునీత, కటికె భాను, అమినాబీ లు సంఘీభావంగా దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా మొదటి రోజు రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ కమ్మ వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో మహిళలను ఆర్థికంగా మోసం చేయడం దారుణమని ఆమె అన్నారు. వివరాల్లోకి వెళితే, కల్లూరు మండలం పర్ల గ్రామానికి చెందిన కురువ సుగుణమ్మ ఆమె భర్త కె.పి.అమీన్ మరో ఇద్దరు వ్యక్తులు కలిసి కమ్మ వెంకటేశ్వర్లు దగ్గర మూడు ఎకరాల తొంభై నాలుగు సెంట్ల భూమిని కొనుగోలు చేయడం జరిగింది. అందుకు అడ్వాన్సుగా అరవై రెండు లక్షల రూపాయలు కమ్మ వెంకటేశ్వర్లుకు సుగుణమ్మ ఆమె భర్త మరియు భాగస్థులు కలిసి ఇవ్వటం జరిగింది. ఏడు నెలలకు పూర్తి డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇద్దరూ అగ్రిమెంట్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏడు నెలలకు డబ్బులు సర్దుబాటు చేసుకుని వెంకటేశ్వర్లును సుగుణమ్మ మరియు ఆమె భాగస్థులు కలిసి రిజిస్ట్రేషన్ పెట్టుకుందామని వెంకటేశ్వర్లను అడిగారు. అందుకు వెంకటేశ్వర్లు భూమి ధర పెరిగిందని, పెరిగిన ధర ప్రకారం అమ్ముతానని చెప్పాడు. దాంతో సుగుణమ్మ మేము కట్టిన డబ్బులు వాపసు ఇవ్వు లేకపోతే భూమి అయినా ఇవ్వు అని వెంకటేశ్వర్లను అడిగారు. వెంకటేశ్వర్లు డబ్బులు తిరిగి ఇస్తాను ఇస్తాను అంటూ కాలయాపన చేసి తర్వాత ఇచ్చేది లేదని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోపో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగిందని బాధితురాలు సుగుణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సుగుణమ్మ పన్నెండు సంవత్సరాలుగా న్యాయం కోసం రాజకీయ నాయకుల చుట్టూ, పోలీసు స్టేషన్ చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయి చివరకు న్యాయపోరాటానికి దిగవలసి వచ్చిందని ఆమె తెలిపారు.మహిళా ఐక్య వేదికను ఆశ్రయించడం జరిగింది.కమ్మ వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో మహిళలను ఆర్థికంగా మోసం చేసుకుంటూ పోతుంటే కమ్మ వెంకటేశ్వర్లు అల్లుడు అయిన డి.యస్.పి. యుగంధర్ బాబు ఆ మోసాలను సమర్థించడం సరికాదని పట్నం రాజేశ్వరి అన్నారు. మహిళలకు అండగా నిలబడాల్సిన పోలీసు అధికారి బంధుత్వం పేరుతో మహిళలను మోసం చేసేవారికి అండగా వుండటం బాధాకరమని ఆమె తెలిపారు.పోలీసు ఉన్నతాధికారులు సదరు డి.యస్.పి.పై వారి మామ కమ్మ వెంకటేశ్వర్ల మోసాలపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక టీమ్ పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలకు సిద్ధం.

## -18 నుంచి 24 వరకు నామినేషన్లు. -25 స్క్రుట్నీ. -26 నుంచి 29 వరకుఉపసంహరణ. -డిసెంబర్ 7 పోలింగ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:

నంద్యాల జిల్లా కావడంతో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య ఎన్నికలకు సిద్ధం చేస్తున్నట్లు కర్నూల్ ఉమ్మడి జిల్లా ఆర్య వైశ్య అధ్యక్ష కార్యదర్శులు, బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త, వీర బొమ్మ నాగ సత్యనారాయణ పేర్కొన్నారు.స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కర్నూల్ కేంద్రంగా జిల్లా అధ్యక్ష పదవి తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకునేవారని అన్నారు.నంద్యాల జిల్లా కావడంతో ఇక్కడ జిల్లా అధ్యక్షులతో పాటు కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని టీజీ వెంకటేష్,ఇల్లూరు లక్ష్మయ్య,జయంతి వెంకటేశ్వర్లు సూచనల మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు విధి విధానాలను తెలుపామని అన్నారు.నంద్యాల జిల్లా పరిధిలో 27 మండలాల పరిధిలో వస్తుందని అన్నారు.అన్ని మండలాల్లోని అందరితో చర్చించి వారి అంగీకారంతో యు నానిమస్ గా నైనా ఎన్నికలు నిర్వహించినా అధ్యక్షులను ఎన్నుకుంటామని అన్నారు.అధ్యక్ష పదవిలో వున్నవారు అందరినీ కలుపుకొని,రాజకీయ,అధికారులతో దైర్యంగా మాట్లాడే వారం, మీడియా, ప్రజలతో సంభందాలు,అవసరమైన సమయంలో నాలుగు రూపాయలు ఖర్చుపెట్టే వారు,విలువైన సమయం మన వారికోసం సమయం కేటాయించే వారు వుండాలని కొందరు అభిప్రాయాలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.ఎన్నికలకు 18 నుంచి 24 వరకు నామినేషన్లు,25 స్క్రుట్నీ, 26 నుంచి 29 వరకు ఉపసంహరణ,డిసెంబర్ 7 ఎన్నికలు వుంటాయని అన్నారు.అన్ని మండలాల ప్రజల అభిప్రాయం మేరకు ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త,కోశాధికారి,సర్వి శెట్టి పార్థసారథి,మాజీ అధ్యక్షులు భవనాసి శ్రీనివాసులు( వాసు), దమ్మాల వెంకటసుబ్బయ్య,మాజీ ప్రధాన కార్యదర్శులు మామిడి నాగరాజు,జంగం శెట్టి,మహాసభ రాష్ట్ర పొలిటికల్ వైస్ చైర్మెన్ ఖండ్ శ్యామ్ సుందర్ లాల్,రామ శేషు, రాం ప్రసాద్,కాల్వ విజయ శేఖర్, తొమ్మంద్రు నాగరాజు,జేవిసి ప్రసాద్,కసెట్టీ చంద్ర శేఖర్,మామిల్ల నాగరాజు,మురళి,జనార్ధన్ ,సుబ్బారావు, అనిల్ కుమార్,చంద్రశేఖర్,మామిడి సబ్బ చంద్రుడు,కొత్త సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుకట్ట వేయడంతో ఆగ్రహించిన..... అన్నదాతలు... జెసిపితో మట్టిని తొలగింపు.



ఆంధ్ర ప్రగతి గడివేముల నవంబర్ 15:

నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలంలో రైతులు వేసిన పంటలకు వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రైతన్నలు వేసిన పంటలకు నీరందక ఎండిపోతున్న తరుణంలో బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి అలగనూరు రిజర్వాయర్ కు నీటిని మళ్లించి అలగనూరు రిజర్వాయర్ ద్వారా గడివేముల మండలంలోని రైతన్నల పంట పొలాలకు నీరు అందించే దిశగా నీటిపారుదల శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయగా అందుకు విరుద్ధంగా అలగనూరు రిజర్వాయర్ తూము వద్దకు నీరు రాకుండా డిఈ మోహన్ రావు గారు తూము వద్దకు నీరు రాకుండా అడ్డంగా మట్టి కట్టను వేసి నీటిని నిలుపుదల చేయాలని చెప్పారంటూ లష్కరులు తూము వద్దకు నీరు చేరకుండా మట్టి కట్టను ఏర్పాటు చేశారు.విషయం తెలుసుకున్న గడివేముల మండలంలోని రైతు సోదరులు ఆగ్రహం వ్యక్తం చేస్తు జెసిపి తీసుకుని వెళ్లి తూము వద్దకు నీటి పారుదలకు వెళుతున్న నీటిని ఆపు చేసిన మట్టికట్టను జెసిబి తో తొలగించి తూము వద్దకు నీటి సరఫరా సాగేందుకు వీలుగా విధంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గడివేముల రైతు సోదరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టే పార్టీకాదని... మాటిస్తే మాటకు కట్టుబడి నిలిచే పార్టీ.

## - ఎమ్మెల్యే శిల్పారవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:

నంద్యాల పట్టణం బొగ్గులైన్ వాసులు గత 40 సంవత్సరాల కల నేడు నెరవేర్చామని, వారందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే పార్టీకాదని... మాటిస్తే మాటకు కట్టుబడి నిలిచే పార్టీ అని నిరూపించామని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణం కుందూనది సమీపంలో పేదలందరికి నవరత్నాలు పథకంలో భాగంగా అర్హులైన అందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇళ్లపట్టాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష చేతుల మీదుగా పేదలందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన లేఅవుట్ లపై కోర్టుకు వెళ్లడం వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. అయితే కోర్టులో కేసులను గెలిచి పేదలకు నేడు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ నాయకులు పేద ప్రజలను మభ్యపెట్టే మాటలతో ఇళ్ల వద్దకు వెళ్లి నమ్మబలికే విధంగా అసత్యపు ఆరోపణలు చేశారన్నారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగనన్న మాటతప్పని మడమతిప్పని నాయకుని బాటలో తాము పేద ప్రజలకు, బొగ్గులైన్ వాసులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చామని గర్వంగా చెబుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కుందూ ప్రాంతంలో ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. విలువలైన స్థలాలను పేదలందరు సద్వినియోగం చేసుకోవాలని, త్వరలో హౌసింగ్ ద్వారా లోన్ ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామన్నారు. అధికారుల సహకారంలో ఎంతో ఉందని, వారి చొరవతో ఇళ్ల స్థలాల వద్ద మౌలిక సదుపాయకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇళ్ల పట్టాలను జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ అధికారులు చేతులమీదుగా ఇవ్వడం జరిగిందని, ఇందులో ఎటువంటి అనుమానాలకు ఆస్కారంలేదని, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. బొగ్గులైన్ ప్రాంత వాసుల తరుపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎలక్ట్రికలల్ ఈఈ రమణారెడ్డి, కౌన్సిలర్లు, చంద్రశేఖర్, శేకి రెడ్డి అనురాధ వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, మునయ్య ,అనిల్ అమృతరాజ్, మా భాష,, అధికారులు పాల్గొన్నారు.



# టిడిపి నేత బీటెక్ రవి పై కేసు అరెస్ట్ నమోదు.

ఆంధ్ర ప్రగతి కడప నవంబర్ 15:

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బీకెట్ రవి అరెస్ట్ అయ్యారు. మంగళవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లల్లో నమోదైన పలు కేసుల నేపథ్యంలో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ అరెస్టుకు సంబంధించిన కొన్ని వీడియోలను తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా విభాగం విడుదల చేసింది.

రాత్రి పులివెందుల నుంచి కడపకు వెళ్తోండగా మార్గమధ్యలో యోగివేమన విశ్వ విద్యాలయం సమీపంలో బీటెక్ రవిని కడప స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వల్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వైద్య పరీక్షల కోసం కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన అక్కడే ఉన్నట్లు సమాచారం.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ గతంలో కడప జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో విమానాశ్రయం వద్ద ఆందోళనకు దిగిన కేసులో బీటెక్ రవిని అరెస్ట్ చేశారనే ప్రచారం జిల్లాలో జరుగుతోంది. నారా లోకేష్‌ను కలవనివ్వకపోవడంతో అప్పట్లో ఆయన కడప ఎయిర్‌పోర్ట్ వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. వారిని దూషించారు. దీనిపై వల్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.గతంలో ఆయనకు పలుమార్లు నోటీసులను కూడా అందజేశారు పోలీసులు. వివరణ ఇవ్వాల్సిందిగా సూచించారు. వాటిని బీటెక్ రవి పట్టించుకోలేదు. ఎలాంటి వివరణలనూ ఇవ్వలేదు. దీనితో బీటెక్ రవిని అరెస్ట్ చేయాల్సి వచ్చిందని కడప స్పెషల్ బ్రాంచ్ పోలీసులు చెబుతున్నారు.బీటెక్ రవి అరెస్టు పట్ల తెలుగుదేశం పార్టీ ఘాటుగా స్పందించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆరోపణలు గుప్పించింది. 20 మంది దుండగులు కిడ్నాప్ చేశారని మండిపడింది. సెల్ ఫోన్ కూడా అందుబాటులో లేదని పేర్కొంది. బీటెక్ రవి అంటే ఎందుకు అంత భయం అంటూ ప్రశ్నించారు.

# సీసీఆర్సి కార్డు దారులకు విరివిగా రుణాలు ఇవ్వండి.

**-పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలందించండి.**

**-బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సామూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 15:

వ్యవసాయం, ఇతర ప్రాధాన్యతా ఉపాధి రంగాలపై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన వారందరికీ విరివిగా రుణాలందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు తోగూర్ ఆర్థర్, ఆర్బిఐ ఏజీఎం మహమ్మద్ జైర్ రెహమాన్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ హెడ్ పిఎస్ నవీన్ కుమార్, ఎల్డియం రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలని బ్యాంకర్లను, అధికారులను ఆశించారు. వ్యవసాయ శాఖ ద్వారా 22,520 మందికి సి.సి కార్డులు జారీ చేశామని... వ్యవసాయంపై ఆధారపడి కౌలు చేసుకుంటున్న రైతులందరికీ విరివిగా రుణాలందించాలని బ్యాంకర్లను సూచించారు. కరువు మండలాలుగా ప్రకటించిన 6 మండలాల్లో రైతులకు తీసుకున్న పంట రుణాలను రిజర్వ్ బ్యాంక్ నిబంధనల మేరకు రీ కన్స్ట్రక్ట్ చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు.

అలాగే 132 చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి కేటాయించిన లక్ష్యం మేరకు 91 యూనిట్లకు రుణాలందించామని మిగిలిన యూనిట్లకు రుణాలందించి యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి ఉపాధి కల్పనకు తోడ్పాటును అందించాలన్నారు. జగనన్న బడుగు వికాసం కింద బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రాధాన్యతనిచ్చి విరివిగా రుణాలు అందించాలని కలెక్టర్ ఆశించారు. పీఎంఈజీపి, హౌసింగ్, స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర స్కీము రుణాలకు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అర్హులయిన వారందరికీ రుణాలను అందించడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. జగనన్న తోడు పథకం క్రింద వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్యశాఖ, పశుసంపద, ఇతర సంక్షేమ రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు.



నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ నీటి వనరులు లభ్యత వున్న ప్రాంతాలు, బ్లాక్ సాయిల్ వున్న ప్రదేశాల్లో ఫిష్ ఆంధ్ర పథకం కింద మత్స్యకారులను ప్రోత్సహించి విరివిగా రుణాలు అందజేయాలని సంబంధిత అధికారులు, బ్యాంకర్లను సూచించారు. చెంచుగూడెంలలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత కల్పించడంతో పాటు వారి గూడెంలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించాలని బ్యాంకర్లను యంపీ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు రూపొందించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

అంతకుముందు ఎల్డియం రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది పంట రుణాల క్రింద 4,937 కోట్ల లక్ష్యానికి గాను 3,252 కోట్ల రూపాయలు రైతులకు మంజూరు చేశామన్నారు. టర్మ్ రుణాల క్రింద 2,126 కోట్లకు గాను 1,374 కోట్లు, ఇతర సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలకు 1031 కోట్లకు గాను 812.81 కోట్ల రూపాయలు పంపిణీ చేశామని మిగిలిన లక్ష్యాన్ని డిసెంబర్ లోపు పూర్తి చేస్తామని కమిటీకి నివేదించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్ అన్ని సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు పట్టణంలోని బయాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించిన : కాట



(పటాన్ చెరు

పట్టణం లోని బయాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం ప్రారంభించి, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఆసిఫ్, బీజేపీ నాయకులు రాజు గార్లను పార్టీ లోకి ఆహ్వానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను, ప్రస్తుత ఎమ్మెల్యే వైఫల్యాలను వివరిస్తూ ఈసారి వారి అమూల్యమైన ఓటును చేతి గుర్తు పై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ /సంగారెడ్డి జిల్లా ఈ ఎన్ టి యుసి అధ్యక్షులు నర్సింహ రెడ్డి,ఏ ఐ తీయుసి జిల్లా కార్యదర్శి బోయినీ ప్రసాద్, సహాయ కార్యదర్శి శివ శంకర్, వెంకట్ రాజం, సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ చిన్న ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, డీసీసీ కార్యదర్శి సామయ్య, మాజీ సర్పంచులు జయమ్మ, రాజి రెడ్డి, సంజీవ రెడ్డి, శ్రీహరి, ఎంపీటీసీ యాదగిరి, గోపాల్, మాజీ ఎంపీటీసీ నాగమణి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ జబ్బిర్, జ్యోతి ,గోపాల్, మోహన్, సల్మాన్ , లింగం గౌడ్, సంజీవ్, కిషన్, కృపయ్య యాదవ్ తదతరులు పాల్గొన్నారు

# బీసీల సామాజిక సాధికారత జగన్‌తోనే సాధ్యం.

ఆంధ్ర ప్రగతి హిందూపురం నవంబర్ 15:
నాలుగున్నరేళ్ల పాలనలో నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అన్న మాటకు నిజమైన అర్థం చెప్పారని శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ సమన్వయ కర్త దీపిక పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలు తలెత్తుకుని జీవించేలా చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సాగుతున్న వైఎస్సార్ సీపీ పాలనలో బీసీలకు నిజమైన రాజ్యాధికారం దక్కిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార యాత్ర రెండో దశ మొదటి రోజున హిందూపురం బస్సు యాత్ర జరిగింది. బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ నేతల సారథ్యంలో జరిగిన యాత్రలో ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఏఏ సందర్బంగా నియోజకవర్గ సమన్వయ కర్త దీపిక మాట్లాడుతూ మన ప్రభుత్వంలో మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శంకర నారాయణ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను అక్కున చేర్చుకున్న ఏకైక నేత సీఎం జగన్ మాత్రమేనని సీఎం జగన్ పాలన చరిత్రలో నిలుస్తుందన్నారు.

గతంలోని ఏ ప్రభుత్వంలోనైనా ఇంత భారీ స్థాయిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు పదవుల్లో ఉన్నారా.. కనీసం వేదిక పైన మాట్లాడే అవకాశం కల్పించారా అని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ప్రశ్నించారు. కేవలం ఓట్లు వేసి వెళ్లిపోయే మనల్ని పిలిచి మన చేతిలో అధికారం ఉంచిన జగనన్నకు మనం తోడుగా నిలవాలన్నారు. సామాజిక సాధికార యాత్ర కేవలం బస్సు యాత్ర కాదని మన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు చేసుకునే విజయ యాత్ర అన్నారు. మైనార్టీ వర్గానికి చిందిన తాను డిప్యూటీ సీఎం అవుతానని కలలో కూడా ఊహించలేదన్నారు. మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు, మన పిల్లలకు ఉన్నత చదవులు అందించిన ఘనత మాజీ సీఎం వైఎస్సార్ కు దక్కుతుందన్నారు. సీఎం జగన్ ఏకంగా మైనారిటీలను చేయి పట్టి అసెంబ్లీకి నడిపించారన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఇద్దరు మైనారిటీలకు పదవులు దక్కకపోగా విభజిత ఆంధ్రప్రదేశ్ లో సీఎం జగన్ చొరవతో ఏకంగా ఐదుగురికి పదవులు దక్కాయన్నారు. బీసీలను పేటెంట్ గా చెప్పుకునే చంద్రబాబు ఆ బీసీలకు ఏం చేశారని ప్రశ్నించారు. హిందూపురంలో సిట్టింగ్ లో ఉన్న బీసీ, మైనారిటీ నేతలను పక్కన పెట్టి సొంత వియ్యంకుడికి సీటిచ్చారన్నారు. సీఎం జగన్ సొంత మేనమామ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కడప ఎమ్మెల్యే టికెట్ అడగ్గా లేదు తాను నా మైనారిటీలకే ఇస్తానని చెప్పిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అన్నారు. 40 ఏళ్లుగా తమ గడ్డ అని చెప్పుకుంటన్న టీడీపీ సైకిల్ షెడ్డులోకి తోసి హిందూపురాన్ని వైఎస్సార్ సీపీ అడ్డగా మార్చి మన పార్టీ జెండా ఎగరేయాలన్నారు. పెత్తందారులు, పేదల మధ్య జరిగే యుద్ధంలో జగన్ పేదల కోసం నిలబడ్డారని, మనం జగన్ కోసం నిలబడే సమయం వచ్చిందన్నారు. చంద్రబాబు అండ్ కో ఎన్ని పొత్తులు, కుట్రలు చేసిన సింహం సీఎం జగన్ సింగిల్ గా వస్తుందన్నారు. హిందూపురంలో వైఎస్సార్ సీపీ నేత దీపికమ్మను గెలిపిస్తే రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

మన జగనన్న కోసం నేను సైతం అంటూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కదం తొక్కుతున్నారని సామాజిక సాధికార యాత్ర రూపంలో ప్రతి వర్గం జగనన్నకు అండగా నిలబడుతోందని మంత్రి ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. ప్రతి గడపలో, ప్రతి సచివాలయంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లబ్ధి అందని వారున్నారా అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లకు కూడా సంక్షేమ పథకాలు అందించామన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పాలించి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు నిజమైన రాజ్యాధికారం అందించారన్నారు. ప్రజలకు రావాల్సిన సంక్షేమం పక్కాగా అందిస్తూ.. నాడు నేడుతో పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. బీసీలకు నిజమైన ఆత్మగౌరవం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే దక్కిందన్నారు. బీసీలే ముఖ్యమంత్రిగా రాష్ట్రాల్లో కూడా బీసీలకు సీఎం జగన్ ప్రభుత్వంలో జరిగినంత లబ్ధి జరగలేదన్నారు. వెనుకబడిన




కులాలను వెన్నెముక కులాలుగా మార్చిన మన ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలతో మరింత సుస్థిరం చేసుకోవాలన్నారు. హిందూపురంలో బీసీ మహిళగా ఎన్నికల బరిలో నిలుస్తున్న దీపికను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, సైకిల్ ను చిత్తుగా ఓడించి షెడ్డుకు పంపాలని మంత్రి ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన తాను 5 ఏళ్లు మంత్రిగా ఉన్నానంటే అంది కేవలం సీఎం జగన్ వల్లే సాధ్యమైందన్నారు. రాజ్యాధికారం ఒకరి చేతిలో కాకుండా ప్రతి వర్గానికి, కులానికి పంచిన నేతగా సీఎం జగన్ చరిత్రలో మిగిలుతారని పేర్కొన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ పథకంతో ఐటీ ఉద్యోగులకు తీర్చిదిద్దిన మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కంటే ధీటుగా చిన్ని పిల్లల నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. మన బీసీలకు నిజమైన ఆత్మగౌరవం దక్కాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలన్నారు. మాట్లాడాలని వెళ్లిన వాళ్లను కొట్టి పంపిన బాలకృష్ణకు ఓటేయాలా.. మన గడప వద్దకే సంక్షేమం అందిస్తున్న జగనన్నకు ఓటేయాలా అని మంత్రి ప్రశ్నించారు. పుట్టిన బిడ్డలు చూడకపోయినా పర్వాలేదని వృద్ధులకు తానున్నానంటూ సీఎం జగన్ సొంత బిడ్డగా తోడున్నారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల గుండె జగన్ జగన్ అని కొట్టుకుంటుందన్నారు. వైఎస్సార్ సీపీ విజయభేరి హిందూపురం నుంచే మొదలు కానుందని ఈ గెలుపులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ భాగం కావాలన్నారు.

# చంద్రబాబు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా.

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు స్కిల్ స్కాం కేసులో బెయిల్ ఇవ్వొద్దంటూ ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వాదించారు. చంద్రబాబు నాయుడుపై రెజూమ్ రివేంజ్‌లో భాగంగా కేసు నమోదు చేసినట్లు ఆరోపణల్లో వాస్తం లేదన్నారు. స్కిల్ స్కాం జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ కుంభకోణంలో వచ్చిన డబ్బులు హవాలా రూపంలో చేరిందన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు సీఐడీ వద్ద ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ నిధులు టీడీపీ ఖాతాల ద్వారా మళ్లించినట్లు సైతం ఆధారాలు ఉన్నట్లు వాదనలు వినిపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దు అని సూచించారు. అంతేకాదు స్కిల్ స్కాం కేసు ఇప్పటికిప్పుడు పెట్టింది కాదని 2015లో కుంభకోణం బయటపడిందన్నారు.కేసు విచారణ 2018లో ప్రారంభమైనట్లు ఏఏజీ వాదించారు. ఏసీబీ, సీబీఐకు సైతం ఫిర్యాదులు అందినట్లు వాదించారు. కక్షపూరితంగా కేసు పెట్టారనేది కేవలం ఆరోపణలు మాత్రమేనని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు.

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కంటి ఆపరేషన్ , హెల్త్ కండీషన్ వివరాలను హైకోర్టుకు న్యాయవాది అందజేశారు. వైద్యుల సూచనల నివేదికను మెమో ద్వారా కోర్టుకు అందజేశారు. ఏఐజీ ఆస్పత్రిలో చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చికిత్స వివరాలను అందులో పొందుపరిచారు. చంద్రబాబు నాయుడు చర్మ సంబంధిత చికిత్స ,గుండె సంబంధిత సమస్యలపై చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. కాల్షియం స్కోర్ అధికంగా ఉందని వైద్యులు తెలిపారని అంటున్నారు. అదే సమయంలో గుండె పరిణామం పెరిగిందని వైద్యులు తెలియజేసినట్లు తెలిపారు. అలాగే గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలకు సంబంధించి సమస్యలు ఉన్నాయని ఈ నేపథ్యంలో కొన్ని రోజులపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపారు. అనారోగ్యం నుంచి కోలుకునేందుకు మందులు వాడాలని వైద్యులు సూచించారని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం మధుమేహం అదుపులో ఉందని.. అయితే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించినట్లు కోర్టుకు మెమోలో తెలియజేశారు.

మరోవైపు చంద్రబాబు నాయుడు కంటి ఆపరేషన్‌కు సంబంధించి వివరాలను కోర్టుకు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు కుడి కంటికి శస్త్రచికిత్స జరిగిందని తెలిపారు. చంద్రబాబు కంట్లో ఐదు వారాలపాటు చుక్కల మందు వేయించాల్సిన అవసరం ఉందని మెమోలో తెలిపింది. ఐదు వారాలపాటు ఇన్ ట్రా ఆక్యుకలర్ ప్రెజర్ చెకప్ తప్పనిసరి అని వైద్యులు సూచించినట్లు న్యాయవాది తెలిపారు. ఈమేరకు ఐదువారాలపాటు కంటి చెకప్ కోసం షెడ్యూల్‌ను కోర్టుకు అందజేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడుకు ఐదు వారాలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చంద్రబాబు నాయుడు మరికొన్నిరోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అనారోగ్యం నుంచి కోలుకునేందుకు మెడిసిన్స్ వాడాల్సి ఉందని వైద్యులు సూచించారని చంద్రబాబు నాయుడు తరఫు న్యాయవాదులు మోమోలో కోర్టుకు తెలియజేశారు.

స్కిల్ స్కాం కేసు విచారణలో సీఐడీ హైకోర్టులో అదనపు అఫడవిట్ దాఖలు చేసింది. ఈ మేరకు సీఐడీ తరఫు న్యాయవాది ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అఫిడవిట్ దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ ఖాతాలకు సంబంధించి వివరాలు కావాలని కోరింది. ఈమేరకు ఇప్పటికే టీడీపీ కార్యదర్శికి నోటీసులు అందజేసినట్లు తెలిపింది. పార్టీల ఖాతాల వివరాలు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. పార్టీ బ్యాంక్ ఖాతాల వివరాలు ఇవ్వాలని కోరుతూ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబుకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 18లోగా వివరాలు ఇవ్వాలని అందులో పేర్కొన్నట్లు స్పష్టం చేశారు. స్కిల్ కేసుకు సంబంధించి పార్టీ ఖాతాలోకి వచ్చిన విరాళాల వివరాలు కావాలని కోరింది.అఫిడవిట్ అనంతరం ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపిస్తున్నారు.

# జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యం




(జహీరాబాద్ జహీరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న ఇప్పుడు అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే దేవాలయ,వాక్ఫ్ భూముల లను అమ్మేసే ప్రమాదం ఉందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి,ఎంఐ పార్టీలు ఒకటేనని కాంగ్రెస్ పార్టీ మాత్రం తన మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా సన్న బియ్యం గురించి మాట్లాడని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు వచ్చాకే సన్న బియ్యం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇండస్ట్రియల్ హబ్ గా ఉన్న జహీరాబాద్ ను హరీష్ రావు సొంత జాగీర్గా భావిస్తూ సిద్దిపేట చెందిన వారితో అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తూ స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జహీరాబాద్ మున్సిపాలిటీ గడువు ముగిసిన ఇంతవరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి భయంతోనే ఎన్నికలు నిర్వహించలేదని హైకోర్టు సైతం మున్సిపల్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన బేఖాతరు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నాయకులు నర్సింలు, అజారుద్దీన్, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు

# నాగన్ పల్లి లో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

(రాయికోడ్ మండలంలోని నాగన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం నాడు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్బంగా మ్యానిఫెస్టో కర పత్రాలను ఓటర్లకు అందజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చంటి క్రాంతి కిరణ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంతి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం వస్తే ఇంకా ఎక్కువగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహిపాల్ రెడ్డి,ఎంపిటిసి నవనీత - విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు పవన్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గోటిగారు పల్లి లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న నాయకులు

(కోహిర్ కోహిర్ మండలం లోని గోటిగార్ పల్లి ఇంటింటా ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రచారం నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు బుధవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూజా తుక్కప్ప బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు ఉప సర్పంచ్ వాసు నాయక్ బిక్కం సింగ్ ఎల్లా రెడ్డి మల్లేశం బానోత్ రాజు పండరి గోపాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో మోసం

(నారాయణ ఖేడ్
డబుల్ బెడ్ రూమ్ ల పేరు చెప్పి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారని, తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ ఒక దరిద్రంగా దాపురించిందని కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో సురేష్ కుమార్ షెట్కార్ ఇంట్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి నేతలు, మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కలిసి మాట్లాడారు. పదేండ్ల కిందట సీఎం కేసీఆర్ ఇందిరమ్మ ఇండ్లను అగ్గిపెట్ట ఇండ్లని అల్లుడు వస్తే ఎక్కడ ఉండాలే, పేదవాళ్లు గౌరవంగా బతికేదెట్ల అని కట్టుకథలు చెప్పి తెలంగాణ ప్రజల్ని మోసం చేశాడన్నారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో అయితే ఆరు సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మాన దశలోనే ఉన్నాయని ప్రస్తుతం అవి మందుబాబులకు అడ్డాగా మారాయన్నారు. ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని, ధరణి పోర్టల్ తో పేదలకు దారుణంగా అన్యాయం జరిగిందని, పేదవారి భూములను బలవంతంగా లాక్కోవడానికి ధరణి పోర్టల్ ను ఒక అస్త్రంగా బడాబాబులు, ఎమ్మెల్యేలు ఉపయోగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 6 గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఒకే దఫాలో మాఫీ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబులెన్సు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారులు

(ఝరాసంగం
ఝరాసంగం మండలంలోని 108అంబులెన్సు ను జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు,అంబులెన్సులోని వివిధ రికార్డులను పరిశీలించి, అంబులెన్సు క్షతగాత్రులను తీసుకెళ్లాడానికి వెంటనే బయలుదేరాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్, జిల్లా ఈఎంఈ హుస్సేన్, తెలియజేయడం జరిగింది, ఇందులో 108సిబ్బంది ఈఎంటి శంకర్, పైలట్ అరుణ్ పాల్గొన్నారు.